జిల్లా పోలీసులను ప్రశంసించిన ఎన్నికల సంఘం

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి శాంతిభద్రతలు పరిరక్షించిన నిర్మల్ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఎన్నికల సంఘం ప్రశంసిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం చైర్మన్ రాజీవ్ కుమార్ లేఖ పంపించారు. మంగళవారం ఎస్పీ జానకి షర్మిల ఈ విషయాన్ని తెలిపారు. పోలీసులు ఇతర శాఖల సమన్వయంతో పని చేయడం ద్వారానే ఇది సాధ్యమైందన్నారు. ఇలాంటి ప్రోత్సాహం భవిష్యత్‌లో మరింత సమర్థంతంగా పని చేసేందుకు దోహదం చేస్తుందన్నారు. డీఎస్పీ గంగారెడ్డి, ఇతర ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

అటకెక్కిన మాస్టర్ ప్లాన్



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన(ఫైల్)



నాటి దేవాదాయ శాఖ మంత్రికి మాస్టర్‌ప్లాన్ చూపుతున్న అధికారులు(ఫైల్)



బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం



- బాసర సరస్వతీ ఆలయ అభివృద్ధిపై నిండా నిర్లక్ష్యం
- వెనక్కి వెళ్లిన రూ.42 కోట్ల నిధులు
- రూ.8 కోట్ల నిధులతోనే పూర్తయిన పనులు
- కొత్త సర్కారుపైనే ఆశలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాసర సరస్వతీ అమ్మవారి పుణ్య క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్‌ప్లాన్ ఏళ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. అప్పట్లో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి ఆలయ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించారు. అయితే దీని కోసం గాను రూ.50 కోట్లను కూడా విడుదల చేశారు. రూ.50 కోట్లు అవసరమవుతాయని నిర్ధారించారు. ఈ నిధులు ఆలస్యంగా విడుదల కావడంతో కొంత మేరకు పనులు జరిగాయి. దాదాపు రూ.8 కోట్ల రూపాయల పనులు చేపట్టి మిగతా రూ.42 కోట్ల విలువైన పనులను విస్మరించారు. ఎప్పటికప్పుడు నిధులు విడుదలకాకపోవడం అలాగే సంబందితశాఖ అధికారుల నిర్లక్ష్యధోరణితో బాసర సరస్వతీ అమ్మవారి మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. రూ.8కోట్ల నిధులతో వీఐపీ అతిథిగృహాల మరమత్తులు, రేకులషెడ్లు లాంటి పనులను మాత్రమే చేపట్టారు. అలాగే ఆలయ విస్తరణ పనులను అప్పటి దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు పనులకు భూమిపూజ చేశారు. అయితే ఆ పనులన్నీ శంకుస్థాపనకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి రూ. 50 కోట్లను విడుదల చేసినప్పటికీ ఆ నిధులను సక్రమంగా వ్యయం చేయలేక సంబంధిత అధికారులు చేతులేత్తేశారు. దేవాదాయ శాఖ నిర్లక్ష్యం కారణంగా విడుదలైన రూ.42 కోట్ల నిధులు ఇప్పటికీ జిల్లా కలెక్టర్ ఖాతాలో నిరుపయోగంగా ఉండిపోయాయి. అయితే నిధుల కొరతతో సతమతమవుతున్న సర్కారు మాస్టర్‌ప్లాన్‌కు విడుదలైన రూ.42 కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతోంది. విడుదలైన నిధులను వెనక్కి రప్పించడం ఆషామాషీ కాదంటున్నారు. అసలే నిధుల కొరతతో సతమతమవుతున్న దేవాదాయశాఖ మరోసారి నిధులను విడుదల చేసే పరిస్థితి లేదంటున్నారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన బాసర అమ్మవారి ఆలయ అభివృద్ధిని పెద్దఎత్తున చేపడతామంటూ అప్పటి సీఎం కేసీఆర్ ఆర్భా టంగా ప్రకటించి దీని కోసం మాస్టర్‌ప్లాన్‌ను తెరపైకి తెచ్చారు. అయితే సంబంధితశాఖ అధికారుల నిర్లక్ష్యధోరణి కారణంగా ఈ మాస్టర్‌ప్లాన్ పనులు ఆచరణకు నోచుకోలేదంటున్నారు. కాగా ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైన మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా వెనక్కి తీసుకున్న రూ.42 కోట్ల నిధులను తిరిగి విడుదల చేయడమే కాకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారు.



అసౌకర్యాలతో సతమతం

బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ముఖ్యంగా పిల్లలకు అక్షరాభ్యాసంతో పాటు సరస్వతీ అమ్మవారి పూజలు చేసేందుకు మనరాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడి అమ్మవారి వద్దకు వస్తుంటారు. రైల్వేసౌకర్యం అందుబాటులో ఉన్న కారణంగా ప్రయాణికులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇతర రాష్ట్రాల వారికి సులభమవుతోందని అంటున్నారు. అయితే అమ్మవారి క్షేత్రంలో అడుగడుగునా సమస్యలే రాజ్యమేలుతున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందు కు వచ్చిన భక్తులకు సరియైన వసతిసౌక ర్యం లేకపోవడం అలాగే క్యూలైన్‌లు సక్రమంగా లేకపోవడం, భక్తుల సంఖ్యకు తగ్గట్లుగా ఇతర సౌకర్యాలతో మరుగుదొడ్లు, మూత్రశాలలు, ధర్మశాలలు ఆశించిన సంఖ్యలో లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారంటున్నారు. ముఖ్యంగా పండుగల రోజున భక్తుల అవస్థలు వర్ణనాతీతం. అయితే సంబంధితశాఖ అధికారులు పండగల కోసం నామమాత్రపు సౌకర్యాలు కల్పిస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత ప్రతిపాదికన సౌకర్యాలు సమకూర్చడంలో విఫలమవుతున్నారంటున్నారు. కాగా భక్తులు ఏళ్ల నుంచి అమ్మవారి క్షేత్రంలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆ దిశగా సర్కారు నుంచి ఆశించిన మేరకు స్పందన కనిపించడం లేదని పేర్కొంటున్నారు.

వెనక్కి వెళ్లిన రూ. 42 కోట్ల నిధులు

కాగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్ అమలు కోసం రూ.50 కోట్లను విడుదల చేసింది. అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యధోరణితో ఆ నిధుల నుంచి కేవలం రూ. 8 కోట్ల రూపాయల పనులను మాత్రమే చేశారు. ఆ చేసిన పనుల్లో కూడా నాణ్యత లేదన్న ఆరోపణలున్నాయి. అయితే అప్పటి ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో మాస్టర్ ప్లాన్‌కు సంబందించిన రూ.42 కోట్ల నిధులను ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్దిరోజుల్లోనే అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి నిధులను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే బాసర మాస్టర్‌ప్లాన్ నిధులను సైతం వెనక్కి తీసుకున్నారు. అయితే వెనక్కి మరలిన నిధులు తిరిగి రాబట్టడం దేవాదాయశాఖ అధికారులకు ఇప్పట్లో సాధ్యంకాకపోవచ్చని అంటున్నారు. ప్రజా ప్రతినిధులు, ఆధ్యాత్మిక సంస్థలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తిరిగి మాస్టర్‌ప్లాన్ కోసం నిధులు విడుదల చేయించి పనులను మొదలుపెట్టాలని కోరుతున్నారు.

కొత్త ప్రభుత్వంపైనే ఆశలు

కాగా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి విషయంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్న విమర్శలున్నాయి. నిధులు విడుదల చేసినప్పటికి ఆ నిధులను వ్యయం చేయకుండా అధికారులు దోబూచులాడారు. అధికారుల వైఖరితో పాటు అప్పటి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య దోరణితో ఆలయ అభివృద్ధి అటకెక్కింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బాసర ఆలయ అభివృద్ధిపై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. వేలాది మంది దర్శించుకునే అమ్మవారి ఆలయ అభివృద్ధి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ ఆలయంగా వెలుగొందుతున్న బాసర సరస్వతీ దేవి ఆలయాన్ని ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

హనుమాన్ ఆలయంలో పూజలు



విట్టాపూర్ హనుమాన్ ఆలయం

కుంటాల, జూన్, 18 : మండలంలోని విట్టాపూర్ హనుమాన్ ఆలయంలో అంబుగాం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త శివాజీ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్థులు పూజలు నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం మృగశిర కార్తే తర్వాత ఈ పూజలను నిర్వహిస్తామని వారు తెలిపారు. వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి



విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను అందజేస్తున్న ఏలేటి

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మంగళవారం పట్టణంలోని కేజీబీవీ, అర్బన్, రూరల్, సోఫీనగర్ గురుకుల పాఠశాలలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రిజిస్టర్లు, హాజరు పుస్తకాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.

శిఖం భూముల్లో ఆక్రమణల తొలగింపు



హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : నిర్మల్ మండలం కొండాపూర్ చెరువులోని శిఖం భూమి ఆక్రమణను మంగళవారం అధికారులు తొలగించారు. సర్వేనెంబర్ 321 మంచిర్యాల రోడ్డును ఆక్రమణకు గురికాగా అధికారులు చర్య తీసుకున్నారు. ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని అధికారులు హెచ్చరించారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

సర్కారు బడిలోనే సకల సౌకర్యాలు

నిర్మల్ అర్బన్, జూన్ 18 : ప్రభుత్వ బడిలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులంతా సర్కారు బడిలోనే చేరాలని మున్సిపల్ కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జుమ్మేరాత్‌పేట్ హైస్కూల్‌లో ఆమె విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మేడారం ప్రదీప్, హెడ్‌మాస్టర్ అల్లం రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

యువతులను వేధించాడని యువకుడిపై దాడి

- లక్ష్మణచాందలో బైఠాయించి మామడ మండలం అనంతపేట్ గ్రామస్థుల ఆందోళన



లక్ష్మణచాందలో అనంతపేట్ గ్రామస్థుల ఆందోళన

లక్ష్మణచాంద, జూన్ 18 : మండల కేంద్రంలో మామడ మండలం అనంతపేట్ గ్రామానికి చెందిన పలువురు మంగళవారం లక్ష్మణచాందలో రోడ్డుపై బైఠాయించారు. తమ గ్రామానికి చెందిన యువతులను ఒక వర్గం వారు ఏడిపిస్తున్నారని ఆరోపిస్తూ ఒక వర్గానికి చెందిన యువకుడిపై దాడి చేసి వారికి వ్యతిరేకంగా నినదించారు. లక్ష్మణచాంద గ్రామస్థుల వివరాల ప్రకారం... అనంతపేట్ గ్రామానికి చెందిన కొందరు యువతులను లక్ష్మణచాంద గ్రామానికి చెందిన ఒకవర్గం యువకులు తరుచుగా టీజింగ్ చేస్తున్నారు. మంగళవారం కూడా ఆ యువకులు అనంతపేట్ వెళ్లి అమ్మాయిలను ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న అమ్మాయిల తరపు సంబంధికులు సదరు యువకులను నిలదీశారు. ఈ నిలదీత సందర్భంగా ఆ యువకులు దురుసుగా ప్రవర్తించి లక్ష్మణచాందకు వచ్చారు. వీరిని వెంబడిస్తూ అనంతపేట్ గ్రామస్థులు లక్ష్మణచాందకు వచ్చి ఆ వర్గానికి చెందిన యువకుడిపై దాడి చేసి మిగతా యువకులను అప్పగించాలని పట్టుబట్టి రగడ చేశారు. ఈ విషయం తెలిసిన ఎస్సై సుమలతపై అధికారులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ గంగారెడ్డి, సీఐ నవీన్‌కుమార్‌లు పోలీసు బలగాలతో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ ఎన్ఎస్‌యూఐ ఆందోళనలు



భైంసాలో ఆందోళన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ యూనియన్ నాయకుడు



ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

భైంసా, జూన్ 18 : లోపభూయిష్టంగా నిర్వహింపబడిన నీట్ పరీక్షను రద్దు చేసి కొత్తగా మరోమారు పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంబంధిత విషయంలో రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజాద్ షేక్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ శ్రేణులు ఆందోళనలు చేపట్టాయి. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుని బల్మూరి వెంకట్ పిలుపు మేరకు చేపట్టిన ఆందోళనల్లో యూనియన్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. ప్రధాని మోదీకి ,ఎన్‌డీఏ సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజాద్ షేక్ మాట్లాడుతూ లోపభూయిష్టంగా నిర్వహింపబడిన నీట్ పరీక్షలో అనేక రకాల అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. పెద్ద తలకాయల ప్రమేయంతో అక్రమాలు జరిగాయన్నారు. సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ప్రక్షాళన చేయాలన్నారు. నీట్ పరీక్ష నిర్వాహణ అవకతవకలపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గ్రేస్ మార్కులు వచ్చిన వారికి కాకుండా నీట్ పరీక్షను పూర్తి స్థాయిలో రద్దు చేసిన కొత్తగా మళ్లి పరీక్ష నిర్వహించాలన్నారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని రాస్తారోకో

ముథోల్, జూన్ 18 : ముథోల్ మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ జాతి అధ్యక్షుడు వరుణ్ చౌదరి, రాష్ట్ర అధ్యక్షుడు బాలుమురి వెంకట్ (ఎమ్మెల్సీ) పిలుపు మేరకు ముథోల్‌ని నయాబాది చౌరస్తా వద్ద మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు భూషణ్, ముథోల్ మండల అధ్యక్షుడు శశి కుమార్‌లు మాట్లాడుతూ... నీట్ పరీక్ష చీట్ పరీక్షలాగ మారిపోయిందని ఆరోపించారు. దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాత్రి, పగలు కష్టపడి నీట్ పరీక్ష రాస్తే దానిలో అవకతవకల కారణంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద లేదని, ప్రధాన మంత్రి ఇప్పటికైనా స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఎన్‌టీఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ సుభత్ కుమార్‌ని వెంటనే తొలగించాలని అలాగే సుప్రీం కోర్టు ద్వారా దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని లేని పరక్షంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ బాసర మండల ఇన్‌చార్జి గంగా ప్రసాద్, దశరథ్, గౌతం, విష్ణు, యశ్వంత్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ అక్రమాలపై రేపు ధర్నా : సీపీఎం



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : నీట్ పరీక్షలో చోటు చేసుకున్న పరిణామాలపై గురువారం ధర్నా చేపట్టనున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అడివయ్యా తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... కేంద్రంలోని మోదీ సంకీర్ణ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని ఆరోపించారు. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణ జరుపాలన్నారు. నాయకులు డి. నూతన్‌కుమార్, సురేష్, తొడసం శంభు, తదితర నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేపు ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : ఛత్రపతి శివాజీ పట్టాభిషేక కార్యక్రమం గురువారం నిర్మల్‌లోని శివాజీ చౌక్‌లో ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు విగ్రహ కమిటీ అధ్యక్షుడు మేడిసెమ్మె రాజు తెలిపారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని కలిసి హాజరు కావాలని కమిటీ సభ్యులు జి. దత్తు, శంకర్‌రావు, కృష్ణంరాజు, శాంతిలాల్‌పాటిల్ దంపతులు ఆహ్వానించారు.

రేపు ట్రస్మా ఆధ్వర్యంలో మానసిక ప్రేరణ తరగతులు

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు గురువారం మానసిక ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ట్రస్మా అధ్యక్షుడు ఏ. చంద్రగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 నుంచి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 నుంచి ఉపాధ్యాయులకు ఈ శిక్షణ తరగతులుంటాయన్నారు. ప్రముఖ సినీ, టీవీ నటుడు ప్రేరకుడు ప్రదీప్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కుమారుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా మంగళవారం ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

నర్సాపూర్(జి), జూన్ 18: మండలంలో మిషన్ భగీరథ తాగునీటి నల్లకనెక్షన్లపైఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు తాగునీటి కుళాయిలపై సర్వేను చేపట్టారు. మండల కేంద్రంలో ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్ ,పంచాయతీ కార్యదర్శి వీణ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో మిషన్‌భగీరథకు చెందిన తాగునీటి వివరాలను నమోదుచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు నరేష్, సంస్కృతి, శైలజ, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు తాటిపత్రిల వితరణ

నిర్మల్ కల్చరల్, జూన్ 18 : నిర్మల్ పట్టణం మహాలక్ష్మి నగర్‌లోని గాయత్రి గోశాలలో గోవుల గడ్డి మోపుల సంరక్షణకు రూ. 6 వేల విలువగల తాటి పత్రులను అందజేశారు. నిర్మల్ హృదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాయుడి రమేష్ నిర్వాహకుడు ప్రవీణ్‌కుమార్‌కు మంగళవారం అందజేశారు. శ్రీరాముల శ్రీనివాస్, సాధం అరవింద్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. వర్షాకాలం దృష్ట్యా గడ్డి మోపులు తడిసిపోకుండా ఉండేందుకు వీటిని సమకూర్చినట్లు తెలిపారు. నిర్వాహకులను అభినందించారు.

కొత్త వారికి అమలు కాని కిసాన్ సమ్మాన్ పథకం

నర్సాపూర్(జి) జూన్ 18 : కేంద్రప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న కిసాన్‌సమ్మాన్ పథకం కొత్తవారికి అందడం లేదని రైతులు ఆవేదన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశానికి వెన్నెముక్క రైతేనని రాష్ట్రంలో రైతు రాజ్యం తెస్తామని ప్రభుత్వాలు చెప్పడమే తప్ప వారి కోసం చేసిన అభివృద్ధి అంతంత మాత్రమే. ఇందుకు ప్రధానమంత్రి కిసాన్‌సమ్మాన్ నిధి పథకం నిదర్శనమని రైతులు పేర్కొంటున్నారు. ఈ పథకం కింద కొత్తవారికి అవకాశం ఇవ్వకపోగా.. ఉన్నవారు తగ్గుతూ వస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కిసాన్ సమ్మన్ నిధి పథకాన్ని 2018 డిసెంబర్‌లో ప్రారంభించింది. ఈ పథకంలో చేరేందుకు రైతులకు 2019 ఫిబ్రవరి 1వ తేదీ కటాఫ్‌గా నిర్ణయించింది. ఐదు ఎకరాల లోపు భూమి ఉండి, యాజమాన్య హక్కులున్న వారందరినీ ఈ పథకంలో చేరేందుకు కేంద్రం అవకాశం కల్పించింది. రూ. 6 వేలను మూడు విడతల్లో కేంద్రం రైతుల ఖాతాల్లో వేస్తుంది.

అర్హులను గుర్తించి కిసాన్ సమ్మాన్ సాయం అందించాలి

● నర్సాపూర్(జి) యంపీటీసీ మంగ్లారపు మల్లేశ్


ఈ పథకాన్ని ప్రారంభించి ఐదేళ్లు గడిచినా ఇప్పటి వరకు 17 విడతల్లో లబ్దిదారులకు కేంద్రం నుంచి సాయం అందింది. కానీ కొత్తవారికి మాత్రం అవకాశం కల్పించలేదు. పాతవారిలో అనర్హులున్నారని లబ్దిదారుల సంఖ్యను సగానికి సగం తొలగించారు. దీంతో కొత్తగా వేలాది మంది రైతులు ఈ పథకంలో చేరడానికి అవకాశం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్త పట్టాదారుల నమోదుకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో లబ్దిదారుల నమోదుకు అవకాశం లేకుండా పోయింది. పీఎం కిసాన్ పోర్టల్ అందుబాటులో లేకపోవడంతో అర్హులైన కొత్త పట్టాదారులకు కేంద్రం నుంచి అందాల్సిన సహాయం అందడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు ఈ పథకం అందేలా చూడాలి.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రదానం



నిర్మల్ కల్చరల్, జూన్ 18 : నిర్మల్ ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు 11 మంది రీజినల్ మేనేజర్ సోలొమాన్ ప్రగతి చక్ర అవార్డుతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆదివారం రీజియన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున మంగళవారం అవార్డులు అందజేశారు. అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. డిప్యూటీ రీజియన్ మేనేజర్లు ప్రణీత్, ప్రవీణ్, నిర్మల్ డీఎం ప్రతిమారెడ్డి, ఆదిలాబాద్ డీఎం కల్పన, ఆసిఫాబాద్ డీఎం విశ్వనాథ్ పాల్గొన్నారు.























దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

● త్వరలో రూ.6 వేల పింఛన్ : ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, జూన్ 18: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మంగళవారం మహిళ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో శారీరక వికలాంగులకు బ్యాటరీ మోటరైజ్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఐదు నెలలు పూర్తయిందన్నారు. త్వరలో వికలాంగులకు రూ.6 వేల చొప్పున పెన్షన్‌లు అందిస్తామన్నారు. సదరం సర్టిఫికెట్ లేని వారు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఫైల్‌లు పట్టుకొని ఎవరూ కార్యాలయాల చుట్టు తిరిగొద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. వాడవాడలా మార్నింగ్ వాక్, పల్లెబాట, ఫోన్‌ఇన్ లాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని,ఆ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులు అధైర్య పడకుండా ఆత్మవిశ్వాసంతో బతకాలన్నారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిక చేసిన మొత్తం 21 మందికి బ్యాటరీ మోటైర్ సైకిల్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సంక్షేమ అధికారి సబిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఖయ్యుం, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు సలావుద్దీన్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

● బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఇంద్రవెల్లి: మండలంలోని హీరాపూర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ మారుతిగూడ గ్రామానికి చెందిన గోడం నాగోరావు సోమవారం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం మారుతిగూడ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇందులో భాగంగా గోడం నాగోరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతి పట్ల బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోడం నాగోరావు అకాల మరణం యావత్ సమాజానికి తీరని లోటని అన్నారు. సర్పంచ్‌గా ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖడే ఉత్తం నాయకులు ఎండీ. మసూద్, సోమోరే నాగోరావు, జహీర్, తదితరులు ఉన్నారు.

అవినీతికి ఆస్కారం లేకుండా పాలన

● ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ● తాంసి, ఇచ్చోడ, బజార్‌హత్నూర్‌లలో విజయోత్సవ సభలు ● పాల్గొన్న పార్టీ శ్రేణులు



తాంసిలో మాట్లాడుతున్న ఎంపీ నగేష్


ఇచ్చోడలో విజయోత్సవ సభలో పార్టీ శ్రేణులతో..

తాంసి, జూన్ 18: అవినీతికి ఆస్కారం లేకుండా సుపరిపాలన అందిస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం లబ్ధిదారుల నుంచి రూ.లక్షల కొద్ది డబ్బులను వసూలు చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా తాంసి మండల నాయకులు కొందరు ఇదే పనిగా లబ్ధిదారులతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. తాను బీజేపీ ఎంపీనని ఇక ఆటలు సాగనివ్వమని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే జిల్లా మొత్తం పర్యటించి ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయో? తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీజేపీ జెండాను ప్రతీ గ్రామంలో ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా మొదటిసారిగా వచ్చిన ఎంపీని మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాటిపల్లి రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సామ సంతోష్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్, పెంటపర్తి స్వామి, సుధాకర్ యాదవ్, అరుణ్‌కుమార్, సదానందం, పులి నారాయణ, పదాల శేఖర్, పరమేశ్వర్, తదితరులు ఉన్నారు.

● 'ప్రజలకు, పార్టీ శ్రేణులకు రుణపడి ఉంటా'

ఇచ్చోడ: తన విజయానికి కృషి చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, బీజేపీ కార్యకర్తల బలంతోనే ఆదిలాబాద్ ఎంపీగా విజయం సాధించానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అభినందన విజయోత్సవ సభకు హాజరై ప్రసంగించారు. ఎంపీగా గెలుపొందాక మొదటిసారిగా ఇచ్చోడకు వచ్చిన సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఎండలను లెక్కచేయకుండా కార్యకర్తలు కష్టపడి మరీ బీజేపీ గెలుపుకు కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీని కలిసి శాలువాతో సన్మానించారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్, తాంసీ జడ్పీటీసీ రాజు, మండల కన్వీనర్ నారాయణ, నాయకులు దయాకర్‌రెడ్డి, పన్పట్టి సురేష్, రాజు, భీంరెడ్డి, చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్టి రవి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

● 'కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి'

బజార్‌హత్నూర్: బోథ్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు హాజరై ఆయన మాట్లాడారు. గతంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా తాను పనిచేశానని తన వంతు మండలంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టానన్నారు. కానీ కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారు పద్ధతి మార్చుకోవాలన్నారు. మండల కేంద్రానికి ఇరువైపులా వంతెనల నిర్మాణాలు, వాటిపై గ్రామాలకు అనుసంధానంగా తారు రోడ్డులను నిర్మించామన్నారు. లోక్‌సభ ఎన్నికలలో కార్యకర్తలు, నాయకులు పార్టీని, తనను గెలిపించినందుకు వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్, మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, మాజి మండల అధ్యక్షుడు బత్తిని సుధాకర్, రైల్వేబోర్డు మెంబర్ జీవీ రమణ, జడ్పీటీసీ ఫోరం అధ్యక్షుడు తాటిపెల్లి రాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు అజిడే కేవల్ సింగ్, సహకార సంఘం ఛైర్మన్ మేకల వెంకన్న, ఎంపీటీసీలు గజానంద్, మురళి, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి : ఎంపీడీవో

తాంసి, జూన్ 18: జూన్ నెలలో ప్రారంభం కానున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్‌కు దీటుగా పని చేస్తున్నాయని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని బడిలో చేర్పించేందుకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత స్థానిక ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీ, సూపరింటెండెంట్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులను సకాలంలో పంపిణీ చేయాలి : తహసీల్దార్

తాంసి, జూన్ 18: ఆయా గ్రామాల్లోని రేషన్ డీలర్లు ప్రతినెల రేషన్ సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని తహసీల్దార్ లక్ష్మీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన పలువురు డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ సరుకులను అందించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి రోజున గ్రామంలో ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రేషన్ బియ్యాన్ని తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సరుకుల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

మహిళ కడుపులో ఆరు కిలోల కంతి

● శస్త్ర చికిత్స చేసి తొలగించిన రిమ్స్ వైద్యులు

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 18 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో వైద్యులు మంగళవారం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. మహిళ కడుపులో నుంచి దాదాపు 6కిలోల కంతిని తొలగించారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకపూర్ గ్రామానికి చెందిన రంజన గత రెండు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధ పడుతోంది. రెండు వారాల క్రితం రిమ్స్‌కు రావడంతో పరీక్షించిన వైద్యులు కడుపులో కంతి ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం నాలుగు సర్జన్‌లు, అనస్తిషియా బృందాలు 3గంటల పాటు శ్రమించి విజయవంతంగా ఆపరేషన్ చేసి కంతిని తొలగించారు. కంతి బరువు 6కిలోలుగా ఉంది. ఈ సర్జరీలో వైద్యులు జక్కుల శ్రీకాంత్, దుర్గగణేష్, అఫ్షాశిరిన్, అనస్తిషయన్లు సతీష్, వెంకటేశ్, శరణ్య, శరత్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● అవగాహన సదస్సులో ఎంపీడీవో చంద్రశేఖర్

తలమడుగు, జూన్ 18: వర్షాకాలం ప్రారంభమైనందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తుగా గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రపరచాలన్నారు. రక్షిత వాటర్ ట్యాంకును వారం వారం బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరచాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. రోడ్లపై చెత్తాచెదారం, నిలువ ఉండకుండా చూడాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 20 నుంచి చేపట్టనున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇందులో ఎంపీవో వినోద్‌కుమార్, వైద్యాధికారి డాక్టర్ హరీష్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయితీ సెక్రెటరీలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

● 'పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత'

తలమడుగు: రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు పర్యావరణ పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హరితహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇందులో హెచ్‌ఎం వెంకట్రావ్, ఎంపీవో వినోద్ కుమార్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు వినోద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

పెరుగుతున్న కూరగాయల ధరలు

● సామాన్యులకు తప్పని తిప్పలు ● నిర్మల్ మార్కెట్‌లో టమాట కిలో రూ. 100 ● వెల్లుల్లి రూ. 200 ● పచ్చి మిర్చి రూ. 120



మార్కెట్‌లో ఉల్లిపాయలు.. వివిధ రకాల కూరగాయలు

ముథోల్, జూన్ 18 : పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. ఏ వస్తువు ముట్టిన భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. గత వారం రోజులుగా పెరుగుతున్న కూరగాయల ధరలు నిర్మల్ జిల్లాలో సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్నాయి. ఒకప్పుడు కూర గాయలు కొనాలంటే వంద పెడితే సంచి నిండేది. కానీ ఇప్పుడు రూ. 500లు పెట్టినా రెండు రకాల కూరగాయలు, ఇద్దరు మనుషులకు సరిపోవడం లేదు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పచ్చడి అన్నం తప్పేలా లేదంటున్నారు. మధ్యతరగతి ప్రజలు ఇక అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించే టమాటదర ఇప్పటికే సెంచరీకి చేరింది. రేపో మాపో మరింత పెరగనుంది. టమాట ధరలను చూస్తే వంట గదిలో స్టవ్ వెలిగించకుండానే మంటలు వస్తున్నాయి. మార్కెట్‌లో కేజీ టమాట ధర రూ. 80 నుంచి రూ. 100 పలుకుతోంది. రాబోయే రోజుల్లో దీని ధరలు ఎంత పెరుగుతాయో అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలో రేకెత్తుతోంది. ఇక మిగతా కూరగాయల పరిస్థితి కూడా ఇలానే ఉన్నాయి. పచ్చి మిర్చి కేజీ రూ. 110 ఉంటే, కాకరకాయ రూ. 100, బెండ రూ. 120, బీరకాయ రూ. 100, కాలీఫ్లవర్ రూ. 80, క్యారెట్ రూ. 60, బంగాళదుంపలు రూ. 40, ఉల్లిపాయలు రూ. 40, అల్లం రూ. 220, వెల్లుల్లి రూ. 200లు, క్యాప్సికం రూ. 120, వంకాయ రూ. 80 కొత్తిమీర రూ. 200లు ఉంది. ఎండ దెబ్బ.. సకాలంలో వర్షం లేకపోవడం... దిగుబడి లేకపోవడం ఇలా అనేక కారణాలతో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. నెలాఖరు వరకు ఈ పరిస్థితి ఇలాగే ఉంటుందని, రాబోయే రోజుల్లో టమాట, పచ్చిమిర్చి, ఉల్లిపాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు పలువురు వ్యాపారులు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆదుకోవాలని సామాన్య జనం కోరుతున్నారు.

అలరించిన భైంసా చిన్నారుల నృత్య ప్రదర్శనలు


జయహో తెలంగాణ అవార్డులతో భైంసా చిన్నారులు

భైంసా, జూన్ 18 : పట్టణంలోని శ్రీనయనం నృత్య కళా నిలయానికి చెందిన చిన్నారులు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. భారత్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జయహో తెలంగాణ పేరిటా నిర్వహించిన నృత్య పోటీలు జరిగాయి. ఇందులో భైంసాకు చెందిన 15 మంది చిన్నారులు నాట్యచారిణి రంగు సౌమ్య నేతృత్వంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమ నిర్వహాకులు నాట్యచారిణి రంగు సౌమ్యతో పాటు పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ ఉత్తమ ప్రదర్శన చేపట్టినందుకు గాను జయహో తెలంగాణ పేరిట అవార్డులను, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

రిమ్స్‌లో ఎన్ఎంసీ తనిఖీలు

ఆదిలాబాద్ రూరల్, జూన్ 18: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ పనితీరును జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) బృందం మంగళవారం పరిశీలించింది. రిమ్స్‌లో పని చేస్తున్న వైద్యులతో డైరెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేశ రాజధాని నుంచి వర్చువల్ విధానంలో బృందం సభ్యులు వివిధ వివరాలను సమీక్షించారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న సేవలు, బోధన, వైద్య సిబ్బంది, చికిత్సల యంత్రాల వివరాలను నమోదు చేసుకున్నారు. కొన్ని విభాగాల్లో సిబ్బంది కొరత కారణంగా నెల రోజుల్లోగా ఆయా విభాగాల్లో సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.

CLASSIFIEDS (ANDHRA JYOTHI)

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875 AJK-185880

AYURVEDA

★ ధన్వంతరి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. వెంటనే కాల్ చేయండి. 7411665060 AJH-002398

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

-: సంప్రదించవల్సిన నెంబరు :-
ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్- అల్వాల్ 70 ఎంఎం ఎ/సి 11.30,2.30,6.30,9.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.50,4.50
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.20,4.35,7.30,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 4.50pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 1.35,4.35 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.25




సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.50,10.10

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45	పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05	ఎం.పి మాల్ - కాచిగూడ 10.40,12.50,7.25,10.30	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40	సినిమాస్ - బాలానగర్ 2.10,10.35	టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40	పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,1.45,7.50,11.05	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,7.30,10.30	సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.55,11.10	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45	లులు మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.05,1.20,7.25,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.50,4.30,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.50,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00,11.00	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,1.45,7.50,11.05	ఎస్‌2 సోమ - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,4.40,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.35,7.15,10.15	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.40,9.40
గలేరియా - పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 10.50,1.50,7.35,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 10.0,4.00,7.15,10.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35,4.15,7.30,10.45	జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.10,1.25,7.35,10.50	సుధా - శాలిబండ 11.00,1.35,10.45	శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.40,7.25,10.25
		డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45			

తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.15,6.15	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 2.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.30,6.15	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	వైజయంతి - నాచారం 2.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శివశక్తి 70ఎంఎం - కాప్రా 2.30,9.30	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	రంగ 70 - జీడిమెట్ల 6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	సూపర్ 70 - బాలాపూర్ 2.15,9.15	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,6.00
		శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 2.00,9.00		BR హైటెక్ - మాదాపూర్ 2.15,9.15
				నర్తకి 70 - అల్వాల్ 2.30,9.30

MYTHRI MOVIE DISTRIBUTORS LLP





జలపాతంలో జాలువారుతున్న కొత్త వర్షపు నీరు

కుంటాల జలపాతానికి జలకళ

నేరడిగొండ, జూన్ 18: మండలంలోని కుంటాల జలపాతానికి కొత్త వర్షపు నీటితో కూడిన వరద నీరు చేరడంతో జలకళను సంతరించుకుంది. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలపాతానికి వరద నీరు రావడంతో జలకళ సంతరించుకోగా పర్యాటకులు తిలకించేందుకు వస్తున్నారు. గత నాలుగు నెలలుగా జలపాతంలో నీరు లేకపోవడంతో బోసిపోయిన జలపాతం వర్షపు నీటితో జలకళను సంతరించుకుంది. గత రాత్రి నుంచి కుంటాల వరద నీటితో పరవళ్లను పెడుతుంది.



కమలంలో.. కలకలం

- జిల్లాలో అంతర్గత విభేదాలతో రగిలిపోతున్న బీజేపీ నేతలు
- ఎన్నికల ఖర్చుపై పార్టీ పెద్దలకు ఫిర్యాదులు
- పక్కదారి పట్టించిన నిధులపై అధిష్ఠానం ఆరా
- అభద్రత గుబులుతో ఢిల్లీకి ఉరుకులు పరుగులు
- జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారిన పార్టీ నేతల తీరు

ఆదిలాబాద్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఫండ్ నిధులను పక్కదారి పట్టించడంపై కమలం పార్టీలో కలకలం రేపుతోంది. ఎన్నికల తర్వాత నేతల మధ్య వర్గ విభేదాలు మరింతగా ముదురుతున్నాయి. పైపైకి అంతా బాగానే కనిపిస్తున్నా.. అంతర్గతంగా మాత్రం ఒకరిపై ఒకరు రగిలిపోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా పార్లమెంట్ పరిధిలోని ఒకరిద్దరు నేతలు లోక్‌సభ ఎన్నికల నిధుల వ్యయంపై పార్టీ పెద్దలకు ఫిర్యాదులు చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గడిచిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన నేతలు పార్టీ లో ఆధిపత్యం కోసం ఎవరికి వారే ఆరాట పడుతున్నట్లు కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఫండ్ లెక్కలను తారుమారు చేయడంపై ఓ జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఖర్చు చేసిన నిధులపై ఆరా తీసినట్లు సమాచారం. పెద్దగా ఖర్చు చేయక పోయినా.. మోదీ ఈమెజ్‌తోనే గెలుస్తామని భావించిన కమలం పార్టీ నేతలు పార్టీ ఫండ్‌ను ఖర్చు చేయకుండా పక్కదారి పట్టించారన్న ఆరోపణలు వస్తున్నాయి. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లోనూ.. పెద్దగా ఖర్చు చేసిన దాఖలాలు లేవంటున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత నేతల మధ్య పార్టీ ఫండ్ నిధుల ఖర్చు చిచ్చు రేపుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఢిల్లీకి చేరిన కమలం పార్టీ నేతల పంచాయతీ జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

వచ్చిందెంత.. పంచిందెంత!?

లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ నుంచి వచ్చిన ఫండ్‌కు, ఎన్నికల్లో ఖర్చు చేసిన నిధులకు ఎలాంటి పొంతన లేకుండానే పోయిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అసలు అధిష్ఠానం ఇచ్చిందెంత? ఎన్నికల్లో పంచిందెంత? అనే ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టించిన నేతపై చర్యలు తీసుకోవాలని సొంత పార్టీ నేతలే డిమాండ్ చేయడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఓ వర్గం నేతలు మరో వర్గంపై పైచేయి సాధించేందుకు ప్రయత్నాలు చేయడం.. ఆపై పోటాపోటీగా ఫిర్యాదులు చేసుకోవడం కమలం పార్టీలో పరిపాటిగా మారిందంటున్నారు. పార్టీలో తమకున్న పరిచయాలు, పలుకుబడితో ఓ నేత చక్రం తిప్పే ప్రయత్నం చేస్తున్నాడంటూ జోరుగా చర్చ సాగుతోంది. అంతేకాకుండా ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకపోయినా.. కమలం పార్టీలో నేతలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం జిల్లా రాజకీయా వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.



ఎన్నికల్లో భాగంగా కమలం పార్టీ కార్యకర్తల ర్యాలీ



జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయం

ఖర్చు లెక్కలపై ఆరా

పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో ఖర్చు చేసిన ఎన్నికల నిధులపై పార్టీ అధిష్ఠానం ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా ఒక్కో నియోజక వర్గానికి రూ.రెండు నుంచి మూడు కోట్ల వరకు మాత్రమే నిధులను ఖర్చు చేసి.. మిగిలిన మొత్తాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు కలిపి రూ.5 నుంచి రూ.6కోట్లను మాత్రమే ఖర్చు చేశారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఏడు నియోజకవర్గాలకు రూ.20 కోట్ల వరకే ఖర్చు చేసినా.. మిగితా సొమ్ము ఎక్కడికి వెళ్లిందన్న అనుమానాలు పార్టీలో వ్యక్తమవుతున్నాయి. ఓ జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయట పడింది. దీంతో కదిలిన అధిష్ఠానం ఎన్నికల లెక్కలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో అంచనాలకు మించిన మెజార్టీని ఇచ్చిన నియోజక వర్గాలకే మొండి చేయి చూపారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే, అరకొరగా ఇచ్చి.. పెద్దమొత్తంలో నిధులను పక్కదారి పట్టించారన్న ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీకి..

ఎన్నికల నిధుల గోల్‌మాల్‌పై ఫిర్యాదులు రావడంతో అధిష్ఠానం పెద్దల పిలుపుతోనే నేతలు ఢిల్లీకి ఉరుకులు పరుగులు పెట్టినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన నిధులు, ఖర్చు చేసిన లెక్కలపై పార్టీ పెద్దలు ఆరా తీసినట్లు సమాచారం. ఢిల్లీకి వెళ్లిన నేతలపై పార్టీ అగ్రనేతలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది. ఎన్నికల్లో ఖర్చు చేయకుండా నిధులను పక్కదారి పట్టించిన నేతలను గట్టిగా మందలించిన పార్టీ పెద్దలు హెచ్చరించారన్న టాక్ వినిపిస్తోంది. గత వారం రోజుల క్రితం వరకు ఢిల్లీలోనే మకాం వేసిన నేతలు తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పుకునే ప్రయత్నం చేసినా.. అధిష్ఠానం పెద్దలు మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇప్పటికీ ఆ నేతలు పార్టీలో అభద్రత గుబులుతోనే ఉన్నట్లు తెలుస్తుంది. పార్టీ ఫండ్ పంపకాలపై నియోజకవర్గాల్లోని పలువురు ముఖ్య నేతలకు పార్టీ పెద్దలే నేరుగా ఫోన్లు చేసి ఆరా తీసినట్లు చెబుతున్నారు. దీంతో నేతల అసలు బండారం బయటపడిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

- పొచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 18: వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆట ఆడారు. మంగళవారం పంజాబ్ చౌక్ నుంచి ఎంప్లాయిస్‌లు కప్పతల్లి ఆడుతూ అశోక్‌రోడ్డులోని పొచ్చమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వర్షాలు కురిసి అన్నదాత సుఖంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా కార్యదర్శి గంద్రత్ సంతోష్ మాట్లాడుతూ ఈయేడు కూడా ఆగ్రో ఉద్యోగులు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆడారని తెలిపారు. అన్నదాతలకు పంటలు బాగా పండాలని కోరుతూ గురువారం మార్వాడి ధర్మశాలలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమల్‌కిషోర్ అగర్వాల్, అగ్రో డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు విలాస్‌రెడ్డి సహకరించారని తెలిపారు. రైతులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.



బాదిగూడలో నూతన విద్యుత్తు స్తంభాన్ని అమరుస్తున్న సిబ్బంది

గిరిజన గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ

ఇచ్చోడ, జూన్, 18: గాలివాన బీభత్సానికి విద్యుత్తు స్తంభంతో నేల కొరగడంతో మండలంలోని బాదిగూడ, తుమ్మలపాడ్, లచ్చంపూర్ గ్రామాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈనెల 16న 'బాదిగూడలో గాలివాన బీభత్సం' అనే శీర్షికను ప్రచురితమైన కథనానికి విద్యుత్తుశాఖ ఏఈ రాజు స్పందించి ఆ గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. బాదిగూడ గ్రామ శివారులో విరిగిపడ్డా విద్యుత్తు స్తంభాల స్థానంలో నూతన విద్యుత్తు స్తంభాలను అమర్చి విద్యుత్తు సమస్యను పరిష్కరించారు. గత రెండ్రోజుగా విద్యుత్తు లేని ఆ గ్రామాలకు విద్యుత్తు సరాఫరా కావడంతో గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఆదిలాబాద్ అడవుల్లో అరుదైన పక్షులు

ఆదిలాబాద్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): దట్టమైన అడవులకు అడ్డాగా మారిన ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో అరుదైన పక్షులు కనువిందు చేస్తున్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి జిల్లా అడవుల్లోకి పక్షులు వలస వస్తున్నాయి. మహారాష్ట్ర, ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న తలమడుగు మండలంలోని కోసాయి దట్టమైన అటవీ ప్రాంతంలో అరుదైన ఇండియన్ పారడైజ్ ఫ్లై క్యాచెర్, ఇండియన్ పిట్ట, సర్పెంట్ ఈగల్ అనే అందమైన వివిధ రకాల పక్షులు సందడి చేస్తున్నాయి. ముఖ్యంగా ఇండియన్ పారడైజ్ ఫ్లై క్యాచెర్ పక్షి గోధుమ రంగులో ఉండి తలపై నల్లని జుట్టును కలిగి పొడవాటి రెండు తోకలతో కనిపించింది. ఈ పక్షి దట్టమైన అడవుల్లోనే నివసిస్తుందని వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తెలిపారు.





అడవుల్లో కనువిందు చేస్తున్న రెండు తోకలపిట్ట





పసుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన ఇండియన్ పిట్ట



అరుదుగా కనిపించే పక్షి సర్పెంట్ ఈగల్

సంక్షిప్త సమాచారం

'నేడు బీజేపీ విజయోత్సవ సభ'

ఉట్నూర్, జూన్ 18: ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అఖండ విజయం సాధించినందుకు ఖానాపూర్ నియోజకవర్గంలో బుధవారం బీజేపీ విజయోత్సవ అభినందన సభ నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీ రాథోడ్‌రమేష్ తెలిపారు. ఉదయం 9గంటలకు మండలకేంద్రంలో, ఆ తర్వాత జన్నారం, దస్తూరాబాద్, కడెం, ఖానాపూర్, పెంబ్లి మండలాల్లో ఈ కార్యక్రమాలు ఉంటున్నందున బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'అందుబాటులో విత్తనాలు'

తాంసి, జూన్ 18: మండల కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయంలో రైతులకు కావాల్సిన సోయా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సీఈవో కేశవ్ తెలిపారు. సోయావేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం జేఎస్ 9305, ఎంఏయూఎస్ 612 అనే రకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. 30 కిలోల బస్తా 2525 రూపాయలకు విక్రయిస్తున్నామని తెలిపారు. సోయా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'ఉద్యోగుల బదిలీలు చేపట్టాలి'

ఇచ్చోడ, జూన్ 18: జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ, ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాల్లో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగుల బదిలీలు వెంటనే చేపట్టాలని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సౌకత్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని మెడిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 8 ఏళ్లుగా బదిలీలు లేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి బదిలీలు చేపట్టాలని కోరతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు నారాయణ, సిబ్బంది కమల హిరమ్మ మాన్ను, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

'కాలనీలో వసతులు కల్పించాలి'

ఆదిలాబాద్ రూరల్, జూన్ 18: ఆదిలాబాద్ పట్టణంలోని 170 కాలనీలో మౌలిక వసతులను వెంటనే కల్పించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ నారాయణ డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా నివసిస్తున్నప్పటికీ రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



అధికారులతో మాట్లాడుతూ..

'ప్రైవేట్'కు దీటుగా బోధన చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజార్షిషా
- కోర్టికల్(బి) అమ్మ ఆదర్శ పాఠశాలలో పనుల పరిశీలన
- ఏకరూప దుస్తులు సరిగ్గా లేకపోవడం పట్ల ఆగ్రహం

నేరడిగొండ, జూన్ 18: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలని స్థానిక ఉపాధ్యాయులను కలెక్టర్ రాజార్షిషా ఆదేశించారు. మంగళవారం మండలంలోని కోర్టికల్(బి) గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. దీనిలో భాగంగా కోర్టికల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు సరిగా కొలతలు లేకుండా ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల తాగునీటి పైప్‌లైన్ సరిగ్గా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నాణ్యమైన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఆ తర్వాత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యం ఎప్పటికప్పుడు తీసుకు రావాలన్నారు. పాత బియ్యం ఉంటే రేషన్‌షాపులో ఇచ్చి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధిస్తారని బడీ ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ఉచిత పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఇందులో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేర్, ఎంఈవో భూమారెడ్డి, సీడీపీవో సౌందరయ్య, డీపీఆర్‌వో బి.తిరుమల, పీజీహెచ్‌ఎం పద్మా, ఎంపీవో లక్ష్మణ్, సెక్టోరియల్ అధికారి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు రాఘవ, శ్రీకాంత్, అనుష, జైపాల్, సౌజన్య, గజేందర్, సుజాత్‌ఖాన్, సెక్టోరియల్ అధికారి, అనిల్, తదితరులు ఉన్నారు.

జాగిలం తార సేవలు మరువలేనివి : ఎస్పీ

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 18: శాంతిభద్రతలను పరిరక్షించే క్రమంలో పోలీసు జాగిలాలు ఉన్నతమైన సేవలను అందిస్తాయని ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. మంగళవారం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు జాగిలం తార ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని శాలువా పూలమాలతో జాగిలాన్ని సన్మానించి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు జాగిలం తార జనవరి 22, 2013న పుట్టిదన్నారు. 2013లో ఐఐటీఏ మోయినాబాద్‌లో ఎల్ సోమన్న హ్యాండ్లర్ వద్ద ఏడాది పాటు ఎక్స్‌ప్లోజివ్స్ పేలుడు పదార్థాలను కనుగొనడంలో శిక్షణను తీసుకొని జిల్లాకు వచ్చిందన్నారు. అప్పటి నుంచి 12 ఏళ్ల పాటు నిర్విరామంగా మందుగుండు సామగ్రి, గన్‌పౌడర్, ఆర్డిఎక్స్, సేఫ్టీఫీజు, టీఎన్టీ, పీఈకే, కార్డెక్స్ పేలుడు పదార్థాలను కొనుగోనడంలో కీలకపాత్ర పోషించి పోలీసు వ్యవస్థకు ఉన్నతమైన సేవలను అందించిందన్నారు. పోలీసు జాగిలం తారతో హాండ్లర్ ఎల్.సోమన్న జాగిలంతో పాటు విధులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. శేష జీవితం ఎటువంటి విధులను నిర్వహించకుండా పూర్తిగా విరామాన్ని అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు ఎ.నవీన్, ఎన్.చంద్రశేఖర్, టి.మురళి, బాంబుస్క్వాడ్ ఇన్‌చార్జీ జె.ప్రేమ్‌సింగ్, డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జీ పి.రమేష్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, డాగ్స్ స్క్వాడ్ బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పోలీసు జాగిలం తారాను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం

అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ..

సబ్ స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్థులు



విద్యుత్ కోతలను నిరసిస్తూ సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న తలమడుగు గ్రామస్తులు

- అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని మండిపాటు

తలమడుగు, జూన్ 18: ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అప్రకటిత విద్యుత్ కోతలను విధిస్తున్నారని మంగళవారం తలమడుగు గ్రామస్థులు, యువజన సంఘాల సభ్యులు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రాత్రి, పగలు తేడా లేకుండా గంటల తరబడి విద్యుత్ కోతలు విధించడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏచిన్న గాలి.. ఏ చిన్నపాటి వర్షం వచ్చిన విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కోతలను విధిస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇన్ కమింగ్ పేరిట గంటల తరబడి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిస్తున్నారని వాపోయారు. అయితే, ఈ విషయమై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు విన్నవించినా.. ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తలమడుగు గ్రామానికి, భీంపూర్ మండలం కరంజి(టి) నుంచి దాదాపు వంద కిలో మీటర్ల దూరం నుంచి విద్యుత్ సరఫరా అవడంతో మార్గమధ్యలో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. విద్యుత్ కోతలతో ఉక్కపోతతో, ఇంట్లో ఉండలేకపోతున్నామని, ముఖ్యంగా చిన్నపిల్లలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అంతేకాకుండా మండల కేంద్రం పక్కన గల రుయ్యడి నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నుంచి విద్యుత్ సరఫరాను అందిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్థానిక యువకులు పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులు విద్యుత్ శాఖ ఏఈ సతీష్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఇబ్బందులు లేకుండా కరెంట్ అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో వీడీసీ అధ్యక్షులు అనం రవి యువజన సంఘాల సభ్యుల నాయకులు అర్జ వేణు, అంబేద్కర్ సంఘం నాయకులు ఏలుగు ఆనంద్, జాలం చంద్రకాంత్, బడగిరి శ్రీకాంత్, మోర్చాక శ్రీకాంత్, రూపేష్, నర్సారెడ్డి, ఉశన్న, రవి, సాయిగౌడ్, ఠాగూర్, వేణు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.